కోట్‌పల్లి పాఠశాలలో విద్యార్థికి బహుమతి అందజేస్తున్న ఎంపీడీవో డేనియల్

బంట్వారంలో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

దౌల్తాబాద్: విద్యార్థికి బహుమతి అందజేస్తున్న ఎంఈవో

దివ్యాంగులను ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలకు..

▫ ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ▫ విద్యార్థులకు ఆటలపోటీలు ▫ విజేతలకు బహుమతులు అందజేత

బంట్వారం/ కోట్‌పల్లి, డిసెంబర్ 3: దివ్యాంగులను ప్రోత్సహిస్తే వారు మరింత ఉన్నత స్థానాలకు ఎదుగుతారని ఎంపీడీవో డేనియల్ పేర్కొన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక పాఠశాలలో విద్యార్థులకు ఆటలపోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేడు ఎంతో మంది దివ్యాంగులు ఉన్నత స్థానాలకు చేరుకున్నారని చెప్పారు. వారికి ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు కుటుంబం, సమాజం చేయుత ఇవ్వాల్సిన అవసరం ఉన్నదన్నారు. కార్యక్రమంలో ఎంఈవో చంద్రప్ప, ఉపాధ్యాయులు మైనోద్దీన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బంట్వారం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో రాములు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను గుర్తించి, వారి ఆసక్తి మేరకు ప్రభుత్వాలు ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని చెప్పారు.

ఇదే సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీవో నాగరాజ్, ఎంఈవో వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

దౌల్తాబాద్: మండల కేంద్రంలోని మండల పరిషత్ బాలికల పాఠ శాలలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా మండల విద్యాశాఖ అధికారి వెంకట స్వామి హాజరయ్యారు. విద్యార్థులకు వివిధ రకాల ఆట పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ దివ్యాంగులను లోపం ఉన్నట్లు చూడ కూడదని, అందరిలో కూర్చోబెట్టి వారికి సమాన అవకాశాలు కల్పించాలన్నారు. వారు భావోద్వేగాలకు గురికాకుండా వారిలోని ప్రతిభా పాటవాలను బయటికి తీసేలా చూడాలని తెలిపారు.

కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయురాలు సాయమ్మ, ఉపాధ్యాయులు సాయిలుగౌడ్, శరణమ్మ, మొయినుద్దీన్, రమేశ్, చంద్రశేఖర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు...అండగా ఉంటాం


సయ్యద్ మైనోద్దీన్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

దోమ, డిసెంబర్ 3: బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు.మంగళవారం దోమ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన ఉదన్‌రావుపల్లికి చెందిన పార్టీ నాయకుడు సయ్యద్ మైనొద్దీన్ అనారోగ్యంతో బాధపడుతూ నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది స్వగ్రామానికి వచ్చాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్యముదిరాజ్, మాజీ సర్పంచ్‌లు రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు మచ్చేందర్‌రెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి, ఫకీర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆనంద్

మర్పల్లి, డిసెంబర్ 3: మండలంలోని కోట్‌మర్పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాచన్న తల్లి బాలమ్మ సోమవారం సాయత్రం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మంగళవారం కోట్‌మర్పల్లి గ్రామానికి వెళ్లి బాలమ్మ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మధుకర్, సీనియర్ నాయకులు ప్రభాకర్ గుప్తా, రఘుపతి రెడ్డి, సొసైటీ డైరెక్టర్ యాదయ్య ఉన్నారు.

డంపింగ్‌యార్డు ఏర్పాటు చేయొద్దు

జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎంపీపీ అరవిందరావు, మాజీ సర్పంచ్‌లు, రైతులు

పరిగి, డిసెంబర్ 3 : పరిగి మండలం రంగాపూర్, మాదారం, నజీరాబాద్‌తండా శివార్లలో డంపింగ్‌యార్డు ఏర్పాటు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ మంగళవారం మాజీ ఎంపీపీ కరణం అరవిందరావు, మాదారం మాజీ సర్పంచ్‌లు రాములు, నర్సింహులు, నాయకులు విజయ్, బాల్‌రాజ్, రైతులు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఆ స్థలంలో డంపింగ్‌యార్డు ఏర్పాటు చేస్తే చుట్టుపక్కల గల పొలాల రైతులకు దుర్వాసనతో ఇబ్బందులు తలెత్తుతాయని, వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని అదనపు కలెక్టర్ తెలిపారు.

పరిగి, డిసెంబర్ 3: మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో మున్సిపల్ కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్లు మున్సిపల్ కార్మికులకు పరీక్షలు జరిపి మందులు అందజేశారు. ఈ శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ ప్రారంభించి పర్యవేక్షించారు. అంతకుముందు ఎస్‌హెచ్‌జీ సభ్యులచే ర్యాలీ నిర్వహించి, అనంతరం జరిగిన సమావేశంలో వారికి రూ.1.82కోట్లు విలువ చేసే రుణాలకు సంబంధించిన చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, తహసీల్దార్ ఆనంద్‌రావు, వైద్యాధికారులు, కౌన్సిలర్లు, మహిళలు పాల్గొన్నారు.

సహోద్యోగికి జవాన్ల ఆర్థిక సాయం



దోమ, డిసెంబర్ 3: మండల పరిధిలోని మోత్కూర్ గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ తిరుపతయ్య భార్య నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది.విషయాన్ని తెలుసుకున్న ఆర్టిలరీ సెంటర్ 2015 బ్యాచ్‌కు చెందిన సహోద్యోగులు(ఆర్మీ జవాన్లు) మంగళవారం మోత్కూర్ గ్రామానికి చేరుకొని తిరుపతయ్యను పరామర్శించి ఆయన కుమార్తెలకు రూ. 25000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో చంద్రయ్య, నర్సింహులు, శ్రీనివాస్, అంజి, సత్యం, రమేశ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారి దారుణ హత్య

అప్పుగా ఇచ్చిన డబ్బులు అడిగినందుకు ఘాతుకం

హయత్‌నగర్ డివిజన్‌లో ఘటన

కాశీరావు (ఫైల్)

హయత్‌నగర్, డిసెంబర్ 3 : తీసుకున్న అప్పు తిరిగి ఇవ్వాలని అడిగిన పాపానికి ఓ వ్యాపారి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ సంఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అద్దవీడు మండలం, దోనకొండ గ్రామానికి చెందిన యక్కలి కాశీరావు(37), భార్య సుమలత, ఇద్దరు పిల్లలతో కలిసి నగరానికి వచ్చి హయత్‌నగర్ డివిజన్ లోని అరుణోదయ కాలనీలో నివాసముంటున్నారు. కాశీరావు కార్లు క్రయ, విక్రయాలు చేస్తుంటాడు. వీరు నివాసముండే ఇంటి మొదటి అంతస్తులో రెండేళ్లుగా పెద్దగాని శేఖర్, పెద్దగాని సాయి, ఐతరాజు శంకర్‌లు అద్దెకు ఉంటున్నారు. వీరిలో సాయి, శంకర్‌లు కలిసి హయత్‌నగర్‌లోని బొమ్మలగుడి వద్ద ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. ఏడాదిగా పెద్దగాని శేఖర్.. కాశీరావుతో కలిసి కార్లు క్రయ, విక్రయాలు చేస్తున్నారు. అయితే.. కాశీరావు వద్ద శేఖర్ 2023, మేలో రూ. 3.60 లక్షలు, జూన్‌లో రూ.1.50 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య అప్పుడప్పుడు గొడవలు జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం సాయి, శంకర్ బయటికి వెళ్లిన తర్వాత శేఖర్ ఒక్కడే రూంలో ఉండగా కాశీరావు డబ్బులు అడిగి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. కొద్దిసేపటి తర్వాత శేఖర్ రూంలో నుంచి బయటికి వెళ్తూ బట్టలు ఆరేస్తున్న కాశీరావు భార్య సుమలతను చూసి నీ భర్తను చంపి పడేశా..అంటూ వెళ్లిపోయాడు. వెంటనే ఆమె పైకి వెళ్లి చూడగా భర్త రక్తపు మడుగులో పడి ఉన్నాడు. దగ్గరికి వెళ్లి లేపడానికి ప్రయత్నించగా కాశీరావు అప్పటికే చనిపోయి ఉన్నాడు. విషయం తెలుసుకున్న వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి, హయత్‌నగర్ సీఐ నాగరాజు గౌడ్, సిబ్బందితో వెళ్లి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. భార్య సుమలత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడి కోసం గాలిస్తున్నారు.

ఏటీఎంలో చోరీకి యత్నం

తాండూరు రూరల్, డిసెంబర్ 3 : ఏటీఎంలో చోరీకి యత్నించిన ఘటన కరణ్‌కోట పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుంది. ఎస్సై విఠల్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. తాండూరు మండలం, కరణ్‌కోట (సీసీఐ)కాలనీ ముందున్న ఏటీఎంలోకి ఇద్దరు దొంగలు చొరబడి, రాడుతో పగులగొట్టేందుకు యత్నించారు. ఏటీఎంలోని అలరాం మోగడంతో దొంగలు పరారీ అయ్యారు. ఏటీఎంలో నుంచి డబ్బులు పోలేదని ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

మహిళ ఆత్మహత్య

ధారూరు, డిసెంబర్ 3: మనస్తాపానికి గురై ఓ మహిళ చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన ధారూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. ధారూరు పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన ఇలిటేపు సాయ మ్మ (45) కూలీ పనిచేసుకుంటూ వికారాబాద్‌లో నివాసం ఉండేది. సాయమ్మ తమ్ముడు ఇలిటేపు ఆనంద్ కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన కావలి వెం కటయ్య, నాగమ్మల కూతురుని తీసుకుపోయిందని వికారాబాద్ పోలీసులు, కావలి వెంక టయ్య, నాగమణి, ఉలెందర్ పదే పదే మీ తమ్ముడు ఎక్కడ అని అడుగుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని మరో తమ్ముడు ఇలిటేపు అశోక్‌కుమార్‌కు సోమవారం రాత్రి ఫోన్ చేసి బాధపడిందని తెలిపారు. ఈ విషయంతోనే అక్క మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుందని మృతురాలు తమ్ముడు అశోక్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎస్‌సీఆర్‌ఈఎస్‌ను గెలిపించండి

హైదరాబాద్, డిసెంబర్ 3 (నమస్తేతెలంగాణ): దక్షిణమధ్య రైల్వే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎస్‌సీఆర్‌ఈఎస్‌ను గెలిపించాలని యూనియన్ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య పిలుపునిచ్చారు. రైల్వే ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తమ యూనియన్ ముందుంటుందని పేర్కొన్నారు. యూనియన్ల గుర్తింపు కోసం ఈ నెల 4 నుంచి 6 వరకు బ్యాలెట్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ఈ ఎన్నికలు 17 జోనల్ రైల్వేలు, 2ప్రొడక్షన్ యూనిట్లలో నిర్వహిస్తారని తెలిపారు.

శ్రీకాంతాచారికి కొవ్వొత్తులతో నివాళి

పరిగి, డిసెంబర్ 3: తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా మంగళవారం రాత్రి పరిగిలో ఆయన చిత్రపటం వద్ద కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళు లర్పించారు. తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జేఏసీ, ప్రజాసంఘాలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ముకుంద నాగేశ్వర్, బి.రవికుమార్, మహేంద్ర బహదూర్, రమేశ్‌యాదవ్, గోపాల్, లక్ష్మణ్, నరేందర్‌రెడ్డి, వెంకటేశ్, నవీన్‌కుమార్, రాజశేఖర్, సన్నీ, గణేశ్, నవీన్, జాన్, రవి పాల్గొన్నారు.

రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలి

చౌడాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ లక్ష్మీకుమారి

కులకచర్ల, డిసెంబర్ 3: రైతులు కొనుగోలు కేంద్రాలను నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని ఏడీఏ లక్ష్మీకుమారి అన్నారు. మంగళవారం చౌడాపూర్ మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు తమ ధాన్యాన్ని తీసుకు వచ్చేటప్పుడు తేమను పరిశీలించాలని, తాలులేకుండా ఉండే ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. సన్న రకాలకు ప్రభుత్వం రూ. 500 బోనస్ చెల్లిస్తుందన్నారు. ఎరువుల దుకాణాల్లో గుర్తింపు ఉన్న మందులను మాత్రమే విక్రయించాలని సూచించారు. అనంతరం చౌడాపూర్‌లో ఫర్టిలైజర్ దుకాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ ఏవో పరిమళ, ఏఈవో విశ్వనాథ్, రైతులు పాల్గొన్నారు.

సమస్యల సాధనకు రిలే దీక్షలు

రిలే దీక్షలో కూర్చున్న ధర్మసమాజ్‌పార్టీ నాయకులు

వికారాబాద్, డిసెంబర్ 3 : పేదలకు ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇండ్ల సాధన కోసం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించినట్లు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహరాజ్ తెలిపారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దీక్షలు నాలుగు రోజుల పాటు కొనసాగుతాయన్నారు. గత నెల నవంబర్‌లో గ్యారెంటీల అమలు కోసం ధర్నాలు నిర్వహించి కలెక్టర్‌కు, మండలాల్లో తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశామని అయినా ఫలితం లేకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా రిలే దీక్షలు ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కో కన్వీనర్లు వెంకటేశ్, మల్లికార్జున్, వివిధ మండలాల, గ్రామనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్కూల్ బస్సులో పొగలు..తప్పిన ప్రమాదం

పరిగి, డిసెంబర్ 3: పరిగి పట్టణంలో మంగళవారం సాయంత్రం ఓ ప్రైవేటు స్కూల్ బస్సులో షార్ట్ సర్క్యూట్‌తో పొగలు వచ్చాయి. ఓ ప్రైవేటు స్కూల్‌కు చెందిన బస్సు విద్యార్థులను ఎక్కించుకొని సాయంత్రం సమయంలో ఇండ్ల దగ్గర దించేందుకు వెళ్తుండగా టెలిఫోన్ ఎక్స్చేంజ్ సమీపంలోషార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా పొగలు వచ్చాయి. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ బస్సును పక్కకు నిలిపి విద్యార్థులందరినీ కిందకు దించారు. ఈ సంఘటన జరిగిన సమయంలో బస్సులో సుమారు 60 మంది వరకు విద్యార్థులు ఉన్నా రు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. బస్సును ఆఫ్ చేయగానే పొగలు తగ్గిపోయాయి. డ్రైవర్ అప్రమత్తమవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. అనంతరం విద్యార్థులను మరో బస్సులో సురక్షితంగా ఇళ్లకు పంపించారు.

గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలి

హైదరాబాద్, డిసెంబర్ 3 (నమస్తేతెలంగాణ): ఈనెల 16 నుంచి 18వ తేదీల్లో ఒకేసారి ఆర్ ఆర్‌బీ(జేఈ), గ్రూప్-2 పరీక్షలు ఉండటంతో అభ్యర్థుల్లో ఆందోళన నెలకొందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్‌మూర్తి, కార్యదర్శి నాగరాజు, డీవైఎఫ్ఐ అధ్యక్షుడు కోట రమేశ్, ఆనగంటి కోటేశ్ అన్నారు. ఒకేరోజు రెండు పరీక్షల కారణంగా అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో గ్రూప్-2 పరీక్షను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

లారీ ఢీకొని సెక్యూరిటీ గార్డు మృతి

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 3 : ఉద్యోగానికి వెళ్లి తిరిగి బైక్‌పై వస్తుండగా లారీ ఢీకొని సెక్యూరిటీ గార్డు మృతి చెందాడు. ఈ సంఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. ఏపీ, గుంటూరు జిల్లా బాపట్లకు చెందిన సాలేగ రమేశ్(43) 23 సంవత్సరాల క్రితం నగరానికి వచ్చి... గాజులరామారంలో భార్యాపిల్లలతో కలిసి నివసిస్తూ... ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. కాగా.. రోజు మాదిరిగానే ఈ నెల 2న రాత్రి గాజులరామారంలోని తన ఇంటి నుంచి బైక్‌పై డ్యూటీకి వెళ్లి... తిరిగి ఇంటికి బయలుదేరాడు. మంగళవారం ఉదయం 4 గంటల సమయంలో కేపీహెచ్‌బీ కాలనీలోని ఆల్మండ్ స్వీట్ హౌజ్ ఎదురుగా యూటర్న్ వద్దకు రాగానే గుర్తు తెలియని లారీ అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రమేశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

CAUTION NOTICE

Date: 30-11-2024

The public are hereby general informed that my client, Sri Bajrang Shah @ Kalpesh Shah S/o.Sri Kushal Das R/o. 5-1-751, Bank Street, Hyderabad-500 095, is authorized to all other family members in respect of the absolute owners of the land admeasuring Ac.439-37 Guntas forming part of survey nos.236 to 276, situated at Penjerla Village, Kottur Mandal, Ranga Reddy District in respect of the property belongs to absolute owners of my client along with family members and the above property some of the family members having known to the particulars with malafide intentionally trying to create a agreement for above respected properties and also trying to deprive the right of ownership of the property.

It is further cautioning to the in general public have trying to create any manner of the documents illegally and if any amounts transactions without any agreement if entered it shall be prosecuted as per law. If any person or persons are having any transactions in respect of the property as above mentioned, if they are entered any manner of the agreement shall stands cancel and which are shaym documents shall not be genuine they are held responsible there off and liable to prosecute as per law.

Hence this caution notice.

Sd/- K. BUCHI BABU, Advocate
Flat No.205, 2nd Floor, Mehtab Arcade, Opp. Ganesh Temple, Tanraka, Secunderabad-500017
Cell No.9246373807

మళ్లీ పెరుగుతున్న పాత తరహా సైబర్‌నేరాలు!

సిటీబ్యూరో, డిసెంబర్ 3 (నమస్తే తెలంగాణ): సైబర్ నేరాల్లో పాత, కొత్త తరహా నేరాలకు సంబంధం లేకుండా నేరస్థులు రెచ్చిపోతున్నారు. ప్రజల్లో విస్తృతమైన అవగాహన రావడంతో పాత తరహా మోసాలు తగ్గాయంటూ సైబర్ పోలీసులు చెబుతున్నా.. పూర్తి స్థాయిలో మాత్రం ఆయా నేరాలు తగ్గ డం లేదు. గతంలో ఇన్సూరెన్స్, లోను, ఓఎల్ ఎక్స్, ఉద్యోగాలంటూ మోసాలకు పాల్పడుతూ వచ్చారు.

ఆ తరువాత లోన్‌యాప్, కలర్ ప్రిడిక్షన్, ఇన్వెస్ట్‌మెంట్, పార్ట్‌టైమ్, డిజిటల్ అరెస్ట్ లంటూ భారీ మోసాలకు తెగబడుతున్నారు. అయితే పాతతరహా మోసాలపై ప్రజల్లో అవగాహన రావడంతో అవి కొన్నాళ్లు తగ్గుముఖం పట్టాయి.

రాజస్థాన్, ఢిల్లీ, హర్యాన, యూపీ, బెంగాల్.. ఇలా పలు రాష్ట్రాల్లోని సైబర్‌నేరగాళ్లను గతం లో అరెస్ట్ చేయడంతో నేరగాళ్లు తమ నేరాలను తగ్గుముఖం పట్టించారు. ఇంతలో ఇదే సైబర్ నేరగాళ్లలో కొందరు విదేశీయులతో చేతులు కలిపి విదేశాల నుంచి తమ దందాలు నిర్వహిస్తూ భారీ మోసాలకు తెరలేపారు. దీంతో పాతతరహా మోసాలు తక్కువ మొత్తంలో జరిగే ఆర్థిక నష్టానికి సంబంధించిన కేసులు తగ్గుముఖం పట్టాయి. అయితే తిరిగి సైబర్ నేరగాళ్లలోకి కొత్తవారు వస్తుండడంతో పాతతరహా మోసా లు ఇటీవల పెరుగుతూ వస్తున్నాయి. ఆన్‌లైన్‌లో గుర్తుతెలియని వ్యక్తులు ఎదో పనిచేస్తామం టూ నమ్మిం చి దానికి డబ్బులు కట్టాలం టూ పాన్, ఆధార్, బ్యాంకు ఖాతాలు తీసుకోవడం, లింక్‌లు పంపించడం చేస్తే అది మోసమని గుర్తించాలని పోలీసులు చెబుతున్నారు. డబ్బు ప్రస్తావన వచ్చిందంటే దానిని అనుమానించాలని పోలీసులు సూచిస్తున్నారు.

ఇంట్లో చోరీ.. నిందితుల అరెస్టు

బంగారు ఆభరణాలు, నగదు స్వాధీనం

విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న బాలానగర్ జోన్ డీసీపీ సురేశ్‌కుమార్

జీడిమెట్ల, డిసెంబర్ 3 : కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోరీకి పాల్పడిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి బంగారు ఆభరణాలు, నగదును స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలానగర్ జోన్ డీసీపీ సురేశ్‌కుమార్ వివరాలు వెల్లడించారు. కూకట్‌పల్లి జయనగర్‌లోని శ్రీ సాయిత ప్యాలేస్‌లో నివాసం ఉంటున్న కె.మధుసూదన్‌రావు నవంబర్ 28న ఫ్లాట్‌కు తాళం వేసి కూతురు ఇంటికి వెళ్లి.. తిరిగి 29న ఉదయం రాగా ఇంట్లో చోరీ జరిగింది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులు సంపంగి లక్ష్మణ్, గుమ్మడి నాగశంకర్, గుమ్మడి మురళిలను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించారు. నిందితుల నుంచి 80 తులాల బంగారు ఆభరణాలు, రూ. 2 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో క్రైమ్ డీసీపీ నర్సింహా, ఏసీపీ సురేశ్‌కుమార్, కూకట్‌పల్లి సీఐ ముత్తు, డీఐ వెంకటేశం, సీసీఎస్ బాలానగర్ ఇన్‌స్పెక్టర్ రాజు, కూకట్‌పల్లి ఎస్ఐలు సతీశ్‌రెడ్డి, గిరిశ్, తదితరులు ఉన్నారు.

భార్య మృతికి కారణమైన భర్తకు ఏడేండ్ల జైలు

రంగారెడ్డి జిల్లా కోర్టులు, డిసెంబర్ 3(నమస్తే తెలంగాణ): భార్య కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన భర్త తొర్పునూరి లింగస్వామికి ఏడు సంవత్సరాల జైలుశిక్ష విధిస్తూ రంగారెడ్డి 4వ అదనపు జిల్లా న్యాయమూర్తి కవిత తీర్పునిచ్చారు. అదనపు పీపీ వెంకటేశ్వర ప్రసాద్ కథనం ప్రకారం..అబ్దుల్లాపూర్‌మెట్‌కు చెందిన నవీనకు అనాజ్‌పూర్‌కు చెందిన లింగస్వామితో వివాహమైంది. కొంతకాలం తర్వాత లింగస్వామి.. నిత్యం మద్యం సేవించి భార్యను శారీరకంగా, మానసికంగా వేధిస్తుండేవాడు. ఈ క్రమంలో 2018, ఆగష్టు29న లింగస్వామి మద్యం మత్తులో ఇంటికి వచ్చి గొడవపడడంతో విరక్తి చెందిన భార్య నవీన కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుంది. ఇరుగు పొరుగువారు మంటలు ఆర్పి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. మృతురాలి తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్షాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడికి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింటు చల్లా శ్రీరాంరెడ్డి S/o. వెంకట్ రెడ్డి, R/o. కేశారం గ్రామము, షాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా వారు, రంగారెడ్డి జిల్లా, షాబాద్ మండలం, కక్కులూర్ గ్రామ శివారులోని భూమి సర్వే నంబరు 422/1/అ లోని విస్తీర్ణము ఎ.2.20 గుంటలు గల వ్యవసాయ భూమిని కొనుగోలు చేసేందుకు సదరు ఆస్తి యజమాని అయిన శ్రీ కౌకుంట్ల అడివప్ప S/o. బాబయ్య R/o. సర్దార్ నగర్ గ్రామము, షాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా వారితో ఒక విక్రయ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు మరియు సదరు యజమానికి గణనీయమయిన బయానా మొత్తాన్ని చెల్లించారు. పైన తెలిపిన ఆస్తి మీద ఎవరేని వ్యక్తికి (వ్యక్తులకు) ఏదేని హక్కు ప్రయోజనం లేదా క్లెయిమ్ ఉన్నచో, నేటి నుండి (07) రోజుల లోపు సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ అడ్రసుదారును గాని లేదా నా క్లయింటును గాని సంప్రదించవచ్చును. లేనిచో సేల్‌డీడ్ నిర్వహించబడుతుంది మరియు ఆ తరువాత వచ్చిన ఆక్షేపణలు ఏవి కూడా అంగీకరించబడవు మరియు అవి రద్దయి నవిగా పరిగణింపబడతాయి. **షెడ్యూలు ఆస